హైదరాబాద్ వార్త

గండిపేట్ జలాశయం రెండు గేట్లు ఎత్తిన అధికారులు

గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన దృశ్యం

నార్సింగి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : భారీ వర్షం కారణంగా వరదనీరు వచ్చి చేరుతండడంతో గురువారం జల మండలి అధికారులు గండిపేట్ జలాశయం రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలి పెట్టారు. ముందు జాగ్రత్తలో భాగంగా నీటిని మూసీలోకి వదిలి పెడుతున్నామని అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతమైన శంకర్‌పల్లి మండలం నుంచి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి గండిపేట్ జలాశయంలో కలుస్తుంది. ఇంకా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పడంతో జల మండలి అధికారులు ముందు జాగ్రత్తగా నీటిని వదిలి పెట్టారు. ఈ జలాశయం లోకి 400.కూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అధికారులు 2.గేట్లను 2.ఫీట్ల ఎత్తుకు ఎత్తి 442.క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలి పెట్టారు. గండిపేట్ జలాశయం పూర్తి సామర్థ్యం 1790.ఫీట్లు కాగా ఇప్పుడు 1788.55కు చేరుకుంది. మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని జల మండలి అధికారులు తెలిపారు. వరద నీరు పెరిగితే దిగువకు నీటిని వదిలి పెడ్తామని జల మండలి అధికారులు వివరించారు.

రాయదుర్గంలో రికార్డు స్థాయిలో రూ.20.50లక్షలు పలికిన లడ్డూవేలం

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : నగరం లోని రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ వద్ద గల అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయకు డి లడ్డూ వేలం కోలాహలంగా కొనసాగింది. గణనాథుడికి నైవేద్యంగా ఉంచిన లడ్డూని నిర్వాహకులు వేలం వేయగా..రికార్డు స్థాయిలో రూ. 20.50లక్షల ధర పలికింది. మై హోమ్ భూజాలో నివసించే వ్యాపారవేత్త సత్తిబాబు మోటూరి ఈ లడ్డూని వేలంలో దక్కించుకున్నారు. గతేడాది ఈ గణేశుడి లడ్డూని వేలంలో సొంతం చేసుకున్న విజయ్‌భాస్కర్‌రెడ్డి ఈ దఫా లడ్డూని సత్తిబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త జూపల్లి వినోద్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినాయకుడికి శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ వద్ద గల అపార్ట్‌మెంట్‌లో కోలాహలంగా లడ్డూ వేలం

రైతులపై సిఎం కెసిఆర్‌ది బూటకపు ప్రచారం

- రైతుసంఘాల ఐక్యవేదిక ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో రైతుల జీవితాలు చిద్రం అవుతుంటే సిఎం కెసిఆర్ రైతు వెలిగిపోతున్నాడంటూ బూటకపు ప్రచారం చేస్తున్నాడని రైతుసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఆరోపించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతు ప్రతినిధులు కెసిఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ 26రాష్ట్రాల నుంచి వచ్చిన రైతుల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసారా..? రైతుల గోడు విన్నారా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాకు చెందిన రైతు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యపై రైతుసంఘాలకు ఏనాడైనా కెసిఆర్ అనుమతి ఇచ్చాడా అని ప్రశ్నించారు. లక్షరూపాయల రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. బ్యాంకులు డిఫాల్టర్లుగా ప్రకటించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రాంనంగర్‌లో వర్షంతో రోడ్డుపై చేరిన వరదనీరు

మళ్లీ దంచికొట్టిన వర్షం

రహదారులపై వరద..రాకపోకలకు తీవ్ర అంతరాయం

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : నగరంలో మళ్లీ భారీ వర్షం కురిసింది. గురువారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మొదలైన వాన దంచికొట్టింది. కుండపోత వర్షానికి ఒక్కసారిగా వణికిపోయింది. పలుచోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.నల్లని మేఘాలు దట్టంగా కమ్ముకొని వర్షం దంచికొట్టింది. కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు వణికిపోతున్నాయి. గురువారం మధ్యాహ్నం కురిసిన కుండపోతతో పలుచోట్ల వరద నీరు పోటెత్తింది. రహదారులపై మోకాళ్లలోతు నీరు నిలిచిపోవడంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారు. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అపార్టుమెంట్‌ల సెల్లార్లలోకి నీరు చేరింది. వర్షపు నీటి ప్రవాహంలో ద్విచక్రవాహనాలు మునిగాయి. దీంతో వాహనదారులు ట్రాఫిక్ జామ్ అయి ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్ని వరద కాలువలుగా మారాయి. సమస్యకు పరిష్కారం లేకపోవడంతో నగర జీవికి రెయినీ, ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు. వర్షం కురిసిన ప్రతిసారీ వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ ఉంచి ఇటు పటాన్‌చెరువు వరకు, పాతబస్తీ నుంచి మాదాపూర్, మల్కాజిగిరి నుంచి ఇబ్రహీంపట్నం వరకు కురిసిన వర్షానికి నాలాలు పొంగిపోయాయి. ఎల్బీనగర్, సైదాబాద్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, రాంనగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసి క్రాస్‌రోడ్, నారాయణగూడ, అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పుర, కాచిగూడ, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, ట్యాంక్‌బండ్,కోఠి, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్‌బాగ్, ఖైరతాబాద్, మంగళ్‌హాట్, ఆఫ్జల్‌గంజ్, కర్మన్‌ఘాట్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట్, నాచారం, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్‌మెంట్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్,బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, కోఠి, నాంపల్లి, దాసుసలాం, పాతబస్తీ, జీడిమెట్ల, మల్కాజిగిరి, ఉప్పల్, బోడుప్పల్, రామంతాపూర్, బోయినపల్లి, అల్వాల్, బోరబండ, యూసఫ్‌గూడ, మైత్రివనం, బేగంపేట, తార్నాక, కుషాయిగూడ, ఈసీఐఎల్, నాచారం, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, మూసాపేట, కూకట్‌పల్లి, నిజాంపేట, ప్యాట్నీ, బేగంపేట, చిలకలగూడ, సికింద్రాబాద్ వారసిగూడ, కంటోన్మెంట్, తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. పలు చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. పలు ప్రాంతాల్లో రోడ్డుపైకి వర్షపునీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అవర్తనం, అల్పపీడన ప్రభావంతో నగరంలో రాగల 24 గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు బేగంపేటలోని వాతావరణ శాఖ ప్రకటించింది. వర్షాల కారణంగా ఆరెంజ్ అలర్ట్‌గా జారీ చేసింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో జిహెచ్‌ఎంసి, జలమండలి, రెవెన్యూ, పోలీసు విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతేనే బయటకు రావాలని హెచ్చరికలు జారీ చేసింది.

నిమజ్జనం నేడే

నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన క్రేన్లు

ట్యాంక్ బండ్‌పై భారీగా ఏర్పాట్లు
గణనాథుల కోసం 22 క్రేన్లు సిద్ధం
12వేల మంది పోలీసులతో బందోబస్తు
రూట్‌మ్యాప్‌ను విడుదల చేసిన హోం శాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నేటి గణేశ్ నిమజ్జనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గతంలో మాదిరిగానే ఈ సారి కూడా హుస్సేన్ సాగర్లో నిమజ్జనాలకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో బుధవారం సాయంత్రం నుండే భారీ క్రేన్లను ఏర్పాటు చేయించింది. ఇందు కోసం జిహెచ్‌ఎంసి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ట్యాంక్ బండ్‌పై 15 క్రేన్లను, ఎన్‌టిఆర్ మార్గ్‌లో మరో 9 క్రేన్లను , పివి మార్గ్, పీపుల్స్ ప్లాజాలో 8 క్రేన్లను ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్‌లో అన్ని రకాల గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి పరిశీలించి పనులను పర్యవేక్షించారు. మరీ ముఖ్యంగా ట్యాంక్ బండ్, ఎన్‌టిఆర్ మార్గ్‌లపై భారీ క్రేన్లను సిద్ధంగా ఉంచడాన్ని పరిశీలించారు. నిమజ్జనం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు అవకాశం లేకుండా ప్రభుత్వం గట్టి నిఘా పెట్టింది. 12 వేలకు పైగా పోలీసులతో బందోబస్తు నిర్వహింపజేస్తున్న సర్కార్ ఇప్పటికే సాగర్ చుట్టూ ఉన్న 200 సిసి కెమెరాలతో నిఘా వేయించింది. ఈ కెమెరాలన్నీ కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు పోలీసులు అనుసంధానం చేయడం గమనార్హం. లక్షల్లో తరలివస్తున్న ప్రజానీకాన్ని కంట్రోల్‌లో ఉంచడంతో పాటు ట్యాంక్ బండ్, ఎన్‌టిఆర్ మార్గ్‌లో జిహెచ్‌ఎంసి , విద్యుత్, వైద్య శాఖలతో పలు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయించింది. కాగా విగ్రహాల నిమజ్జనం కోసం అవసర మేరకు అదనపు క్రేన్లను సైతం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. క్రేన్ నెంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహా గణపతిని నిమజ్జనం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. సాగర్‌లో నిమజ్జనం కారణంగా హుస్సేన్ సాగర్‌లో వ్యర్థాల తొలగింపునకు గాను 20 జెసిబిలను అందుబాటులోకి తెచ్చారు.

శోభాయాత్ర రూట్‌మ్యాప్ : కాగా గ్రేటర్ హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిపే ప్రాంతాలను వివరిస్తూ హోం శాఖ అధికారులు ఓ రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. దీని ప్రకారం బాలాపూర్ గణేషుడి నుండి ప్రారంభమై పాతబస్తీ మీదుగా కోఠి, జిపిఓ ఆబిడ్స్ మీదుగా ట్యాంక్ బండ్‌కు చేరుకోనుంది. ఈ రూట్ మ్యాప్‌కు అనుగుణంగా నిఘాను కూడా పెంచారు. కాగా నిమజ్జనం కోసం 168 గణేశ్ యాక్షన్ బృందాలను జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేయించింది. 10 వేల మంది శానిటేషన్ సిబ్బందినీ బల్దియా నియమించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో 74 ప్రాంతాల్లో నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో 28 శాశ్వత కొలనులు కాగా 24 ప్రాంతాల్లో పోర్టబుల్ బేబీ పాండ్స్ ఏర్పాటు చేయగా మరో 22 చోట్ల గ్రౌండ్ పాండ్స్‌ను సిద్ధం చేశారు. గణేష్ నిమజ్జనాలకు తెలంగాణ సర్కారు ఏర్పాట్లు చేస్తుండడంతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఆమరణ నిరాహార దీక్షను విరమించారు.

ఇటు బందోబస్తు..అటు వాహనాలు రెడీ : గణేశ్ నిమజ్జనం కోసం 12 వేల మందితో పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. తద్వారా నిమజ్జనానికి భద్రతా పరంగా పోలీసులు గట్టి నిఘా పెడుతున్నారు. ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం కోసం ట్రాఫిక్ పోలీసులు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ఆ ప్రకారంగానే సాగేలా చూస్తున్నారు. అంతే కాకుండా ఖైరతాబాద్ గణేశ్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసులు చూస్తూ వస్తున్నారు. ఇటు హెచ్‌ఎండిఏ, జిహెచ్‌ఎంసి అధికారులు నిమజ్జం కోసం పలు చొట్ల మినీ ట్యాంక్ బండ్లను ఏర్పాటు చేశాయి. కాగా రవాణాశాఖ పరంగానూ అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో నేడు నిర్వహించనున్న వినాయక నిమజ్జన వేడుకలపై రవాణా శాఖ పరంగానూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మరీ ముఖ్యంగా వినాయక విగ్రహాల తరలింపు కోసం 2000లకు పైగా వాహనాలను నిర్వాహకులకు రవాణా శాఖ అధికారులు అందజే శారు. సంగారెడ్డి, పటాన్‌చెరువు, బిహెచ్ఇఎల్, లింగంపల్లి నుండి హైదరాబాద్ సిటీకి వచ్చే భారీ వాహనాలను పోలీసులు అనుమతించడం లేదని, ఇందుకు సహకరించాలని సూచిస్తున్నారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్‌పై కూడా గణేశ్ నిమజ్జన వాహనాలను అనుమతించడం లేదని ఇందుకు సహకరించాలని చెబుతున్నారు. గత ఏడాది కంటే కూడా ఈ సారి వాహనాలు డిమాండ్ అమాంతంగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. వినాయక మండపాల నిర్వాహకుల నుండి తమకు వారం రోజుల నుండి డిమాండ్ పెరిగిందని, ఈ క్రమంలో అవసరమైనన్ని వాహనాలను సిద్ధం చేసి వారికి అందజేశామని చెబుతున్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన రోజు నుండే భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు వాహనాల కోసం ఆర్‌టిఏ అధికారులను సంప్రదింపులు జరుపుతూ వచ్చారు.

క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

నిమజ్జనం కోసం నేడు ప్రభుత్వ సెలవు

గణేశ్ నిమజ్జనం సందర్భంగా మూడు జిల్లాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నేడు సెలవు దినంగా ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. నేటి సెలవుకు బదులుగా నవంబర్ 12న రెండో శనివారం రోజు పని దినంగా ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

గణేష్ నిమజ్జనం..మెట్రో రైళ్ల సమయం పొడిగింపు

ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల వరకు మెట్రో సేవలు

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : గణేశ్ నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రత్యేక సేవలు అందించనున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల వరకు మెట్రో రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ మేరకు మెట్రో ఎండి ఒక ప్రకటన విడుదల చేశారు. "గణేశ్ నిమజ్జనం రోజున ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా మెట్రో రైళ్ల సమయాన్ని పొడిగిస్తున్నాం. చివరి మెట్రో రైలు సెప్టెంబరు 10న ఒంటిగంటకు బయలుదేరి దాదాపు 2 గంటల సమయంలో సంబంధిత స్టేషన్‌కు చేరుకుంటుంది. తిరిగి మరుసటి రోజు ఉదయం 6గంటల నుంచి మెట్రో సేలు యథావిధిగా నడుస్తాయి. ప్రయాణీకులు మెట్రో సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రొ.రోజారాణి తిరిగి విధుల్లోకి

తార్నాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొ. రోజారాణిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఆమెకు పలువురు విద్యార్థి సంఘాల నేతలు ఆమెకు అభినందనలు తెలిపారు. తెలంగాణ బహుజన స్టూడెంట్స్ జెఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్, జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్, పెంట కృష్ణ ప్రొ రోజా రాణికి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.

కోకాపేట్ చెరువులో మృత్యువాత పడ్డ చేపలు

- లబోదిబోమంటున్న ముదిరాజ్ కుటుంబాలు

నార్సింగి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : గండిపేట్ మండల పరిధిలోని కోకాపేట్ చెరువులో వేలాది చేపలు మృత్యువాతన పడ్డాయి. మృతి చెందిన చేపలన్నీ చెరువు నీటిపై తేలి, ఒడ్డుకు కొట్టుకు వచ్చాయి. చెరువులో ఎటు చూసినా చేపల కళేబరాలే కనిపిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కోకాపేట్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి చనిపోయిన చేపలను చేతుల్లో పట్టుకొని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలంలోనే ఈ చెరువులో లక్షకు పైగా చేప పిల్లల ను వదిలి పెట్టామని, సుమారు పావు కిలో సైజ్ పెరిగిన ఈ చేపలన్నీ మృతి చెందడంతో తమ ఆదాయమంతా గంగపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చేపలపైనే ఆధారపడి తాము జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు ఇవన్నీ చనిపోవడంతో తామంతా పస్తులుండాల్సిన దుస్థితి దాపురించిందని వారు కన్నీరుమున్నీరయ్యారు. గత పదేళ్ల వరకు ఈ చెరువులోని నీటిని మేము తాగే వారమని, పొలాలకు వాడుకునే వారమని, ఇందులో స్వచ్ఛమైన నీరు ఉండేదని స్థానికులు తెలిపారు. పెరుగుతున్న నగరీకరణతో మాగ్రామానికి చెందిన చెరువు స్థలం కొంత కబ్జాపాలవ్వడంతో పాటు డ్రైనేజి నీరు అంతా దీనిలోకే కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులలోని కెమికల్ నీరు, డ్రైనేజి నీరంతా ఈ చెరువులోకే వదిలి పెట్టడం వలన ఇప్పుడు నీరంతా కలుషితం అయ్యి చేపలు కూడా మృతి చెందుతున్నాయని స్థానికులు ఆరోపించారు. మృతి చెందిన చేపలకు నష్టపరిహారం ఇప్పించాలని ముదిరాజ్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

చనిపోయిన చేపలను చూపిస్తున్న దృశ్యం

గణేష్ నిమజ్జనానికి విద్యుత్‌శాఖ ప్రత్యేక ఏర్పాట్లు

- అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరాను పరిశీలనకు ఇంచార్జ్‌లు
- టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఎండీ రఘుమారెడ్డి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త : నేడు గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగే గణేష్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు సంస్థ అన్నిఏర్పాటు చేసిందని దక్షిణ తెలంగాణ పంపిణీ సంస్థ చైర్మన్ గౌరవరం రఘుమారెడ్డి తెలిపారు. గురువారం ట్యాంక్‌బండ్‌పై టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లను ఆయన ప్రారంభించారు. మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబద్ నగర పరిధిలో గణేష్ నిమజ్జనం చేసే అన్ని చెరువులు కుంటల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనంగా 20 500కెవిఏ, 7 315 కెవిఏ, 43, 160కెవిఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, 13కిలోమీటర్ల ఎల్‌టి కేబుల్ ఏర్పాటు చేశామన్నారు. దీనికి తోడు రోడ్‌క్రాసింగ్‌లు, వదులుగా నున్న తీగలు సరిచేడయం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, అవరమైన చోట ఇన్సులేషన్ ఏర్పాటు, ఇనుప స్థంబాలు ఫ్యూజ్‌బాక్సులు ఉన్నచోట వివిసి పైపులు, ప్లాస్టిక్ షీట్లు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగరంలోని సర్దార్ మహల్, హుస్సేన్‌సాగర్, బషీర్‌బాగ్, గాంధీనగర్, సరూర్‌నగర్ వంటి ఇతర ప్రాంతాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశామన్నారు. ఈనిమజ్జన కార్యక్రమంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఇంచార్జ్‌గా వ్యవహించనున్నట్లు సిఎండి పేర్కొన్నారు. అలాగే ముఖ్యమైన 24 ప్రాంతాల వద్ద చీఫ్ జనరల్ మేనేజర్, సూపరిడెంట్ ఇంజనీర్ స్థాయి అధికారులను ఇంచార్జ్‌లుగా నియమించడం జరిగిందన్నారు. దీనికి తోడు ఎన్‌టిఆర్ మార్గ్ ప్రాంతానికి టి.శ్రీనివాస్ (డైరెక్టర్ ప్రాజెక్ట్) ట్యాంక్ బండ్ ప్రాంతానికి జె.శ్రీనివాస్‌రెడ్డి, (డైరెక్టర్ ఆపరేషన్) బంజారాహిల్స్, సికింద్రా బాద్ సర్కిల్‌కు సిహెచ్ మధన్‌మోహన్‌రావు (డైరెక్టర్ పి అండ్ఎంఎం), సంజీవయ్యపార్క్ ప్రాంతంలో జి.గోపాల్ డైరెక్టర్ (డిపిఈ) ఎనర్జీ ఆడిట్, ఐడిఎల్ రంగారెడ్డి జోన్ ప్రాంతానికి కే.రాములు డైరెక్టర్ (కమర్షియల్) సరూర్‌నగర్ చెరువు ప్రాంతానికి జి.పర్వతం, డైరెక్టర్ (హెచ్ఆర్‌డి)చార్మినార్ ప్రాంతానికి ఎన్.స్వామిరెడ్డి డైరెక్టర్ ఐపిసి లు పర్యవేక్షిస్తారని సిఎండీ తెలిపారు. మండప నిర్వాహకులు, ప్రజలు విద్యుత్ భద్రత సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ అవాంచనీయ పరిస్థితులు ఏర్పడినప్పుడు సమీపంలోని విద్యుత్‌శాఖ కంట్రోల్‌రూమ్‌వారికి గానీ ట్యాంక్‌బండ్‌పై విద్యుత్ కంట్రోల్ రూం 7901530966, ఎన్టీఆర్ మార్గ్ 79015 30866 దవనఆర తమ శాఖవారికి తెలియజేయాలని సిఎండీ తెలిపారు.

దళిత, బహుజనులు చైతన్య వంతులైతేనే భవిష్యత్

- వంచిత్ ఆగాడీ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్

చిక్కడపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : దళిత, బహుజన వర్గాలు చైతన్యవంతులైతేనే భవిష్యత్తు బాగుంటుందని వంచిత్ ఆగాడీ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వంచిత్ ఆగాడీ పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం రాష్ట్ర కోఆర్డినేటర్‌లు ఉమ్మడి ఆనంద్, బండి విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ దళిత, బహుజన వర్గాలు ఎన్నికల్లో వేటికి ఆశపడకుండా ఓటును ఆయుధంగా చేసుకుని ఈవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు. సామాజికజీవితానికి విలువనివ్వకుండా వ్యక్తిగత జీవితానికి విలువనివ్వడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజానికి పార్టీకి ఏదో చేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. అంబేద్కర్‌వాదులు జ్ఞాన వంతులు అని, బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలలో ఐక్యత లేకపోవడం వల్లే దేశంలో ఆర్ఎస్ఎస్ వంటివి లాభపడుతున్నాయని, అంబేద్కర్ వారసులు ఐక్యతతో ముందుకు సాగాలని, వీరందరు మంచి చదువుకుని తన పిల్లలకు ఉత్తమ విద్యను అందించడానికి కృషి చేయాలన్నారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమర్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌లు బెల్లి కృష్ణయాదవ్, యర్రమల్ల రాములు, జహంగీర్ పాష, దర్శన్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ షకీల్ అహ్మద్, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాఇంచార్జ్‌లు విజయ్‌కుమార్, పరుశురామ్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ప్రకాశ్ అంబేద్కర్

నేడు ఏఎం పుష్పక్ రద్దు : డిఎం రాంమోహన్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ స్టేషన్, రాణిగంజ్, ట్యాంక్ బండ్, సచివాలయం, మెహిదీపట్నం మీదుగా శంషాబాద్ మీదుగా ఏఎంరూట్ పుష్పక్ ఏసీ బస్సులను శుక్రవారం రద్దు చేయడం జరగుతుందని కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు. ఈ నెల 10 శనివారం నుంచి యధా విధిగా ఏఎం రూట్ బస్సులు నడుస్తాయని ఆయన తెలిపారు.

బోయిన్‌పల్లిలో ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి హరిశ్‌రావ్, ఎమ్మెల్యేలు జి.సాయన్న, మాధవరం కృష్ణారావ్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాండు యాదవ్

ఆదివారాలు పనిచేయనున్న జవహర్ బాలభవన్

నాంపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని జవహర్ బాలభవన్ ఇక నుండి యధాతథంగా ప్రతీ ఆదివారాలలో పనిచేయనున్నట్లు, ప్రతీ శుక్రవారం సెలవు దినంగా ఉంటుందని జవహర్ బాలభవన్ సంచాలకురాలు, ప్రత్యేకాధికారి డా. జి.ఉషారాణి తెలిపారు. కరోనా కారణంగా పిల్లల ఆరోగ్యం దృష్ట్యా తాత్కాలికంగా శుక్రవారం పనిచేసినప్పుటికీ ప్రస్తుతం కరోనా పూర్తిగా అదుపులో ఉన్నందున తిరిగి యధావిధిగా ఆదివారం పనిదినంగా నడపబడనుందని ఆమె వివరించారు. జంటనగరాల్లోని బాలబాలికలు జవహర్ బాలభవన్ నిర్వహిస్తున్న వివిధ కళలలో శిక్షణ పొందుతూ సాంస్కృతిక, కళలలో తమ ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాలని, ఇతర పూర్తి వివరాలకు జవహర్ బాలభవన్ ఫోన్ నంబరు 040-23233956లో సంప్రదించాల్సిందిగా సంచాలకురాలు జి.ఉషారాణి కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా ఫించన్

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన 686మంది లబ్ధిదారులకు నూతన ఆసరా ఫించన్ కార్డులను గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 46లక్షల కుటుంబాలకు ఆసరా ఫించన్‌లను అందజేస్తున్నారు. గత పాలకుల హయాంలో వృద్ధులకు ఫించన్లు 200రుపాయలు మాత్రమే ఇచ్చారని, కేసీఆర్ 2,016రూపాయలు ఇస్తున్నారన్నారు. బిజేపి పాలిత రాష్ట్రాలలో పేద ప్రజలకు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలులో లేవని గుర్తుచేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తెలంగాణను అభివృద్ధిలో నడిపిస్తున్న నాయకుడు సీఎం కేసీఆరేనని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా ఫించన్ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, డివిజన్ టీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఫించన్ కార్డును అందజేస్తున్న కెపి వివేకానంద్

విద్యాశాఖ అధికారికి వినతి

గోషామహల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : టి.ఎన్.జి.ఓ.స్కూల్ ఏడ్యుకేషనల్ శాఖ హైదరాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీని కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం అందచేశారు. విద్యాశాఖ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి బాస్కర్‌లు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 17మందికి కంపాషినేటివ్ ఉద్యోగులకు ప్రభుత్వ రేషియో ప్రకారం జూనియర్ అసిస్టెంట్‌గా, తగిన పదోన్నతి కల్పించేందుకు పోస్టింగులు ఉన్నప్పటికి, వారిని భర్తీ చేయకుం డా కాలయాపన జరుగుతుందన్నారు. వారు తీవ్ర నిరాశకు గురవుతున్నట్లు తెలిపారు. అందుకు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ వారినుద్దేశించి మాట్లాడుతూ కంపాషినేట్ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించి,వారికి తగిన న్యాయం జరిగే విధంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వి.కరుణ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి వివరించి ంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, సభ్యులు శంకర్, గీతా, ఎం.ఎ.ముజీబ్, యూనిట్ కోశాధికారి ఎస్.డి.ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు రవి, జాయింట్ సెక్రటరీ జయంతిరెడ్డి, సభ్యులు ప్రియదేవ్‌ఠాకూర్, ముజాహిద్‌అలీ, పర్మేష్‌రాజు, సుదర్శన్‌గౌడ్, జుల్ఫీకర్, హేమలతా, షాజీదా, నాగప్రేమేష్, కొండశశాంక్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందచేస్తున్న ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీకి

సుశీలాసుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : సుప్రసిద్ధ సాహితీవేత్త, కవి, పండితుడు, విమర్శకుడు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గాను, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా పనిచేసిన ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం సంస్మరణార్థం నెలకొల్పిన జి.వి.ఎస్. సాహితీ పురస్కారం, ఆయన అర్ధాంగి సుశీలా సుబ్రహ్మణ్యం పేర నెలకొల్పిన సుశీలాసుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాలను ఈ నెల 13న ఆచార్య జివిఎస్.సుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకొని ధ్రువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి తెలియజేశారు. జి.వి. సుబ్రహ్మణ్యం 4వ సాహితీ పురస్కారానికిగాను ప్రసిద్ధ పండితుడు ఆచార్య వేటూరి ఆనందమూర్తి, సుశీలాసుబ్రహ్మణ్యం 3వ సారస్వత పురస్కారానికిగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు ప్రొఫెసర్ ఆచార్య మలయవాసినిలు ఎంపికైనట్లు, పురస్కార గ్రహీతలు సంస్థ తరఫున ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు, మెమెంటో, పట్టువస్త్రాలు, దుశ్శాలువాలతో సత్కరించనున్నట్లు డా. కె. వి.రమణాచారి తెలిపారు. ఈ నెల 13 రాత్రి 6గంటల నుండి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలుగుభాషా రథసారథి, ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, మాజీ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ సభాధ్యక్షతన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య డి.విజయకుమారి, డా. ముక్తేవి భారతి, సి. వెంకట్, కె.లక్ష్మిప్రసాద్, స్వామి తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారని, డా. గంగిశెట్టి లక్ష్మీ నారాయణ సభానిర్వహణ కావిస్తారని డా. కె.వి.రమణాచారి వివరించారు.

నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు - ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని, హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ప్రభుత్వం నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినా బిజెపి నేతలు రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. గురువారం బర్కత్‌పుర, హౌసింగ్ బోర్డుకాలనీ పార్కులో గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. నిమజ్జనానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కొన్ని శక్తులు లేనిపోని నిందలు మోపుతున్నారని ఆరోపించారు. హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని భారీ క్రేన్లను అందుబాటులో ఉంచిందని ఆయన స్పష్టం చేశారు. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను ప్రశాంతంగా నిమ్జనం చేయడానికి మండప నిర్వాహకులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. పోలీసులు జిహెచ్ఎంసి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, ఓంప్రకాష్ యాదవ్, హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కు అధ్యక్షుడు శేషునారాయణ, చిట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో బిడ్డి రాంబాబు తదితరులు

హిమాయత్‌నగర్ డివిజన్‌లో ఫీవర్ సర్వే

సైఫాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : హిమాయత్‌నగర్ డివిజన్‌లోని ముత్యాలబాగ్‌లో గురువారం డాక్టర్ల బృం దం ఇంటిం టి ఫీవర్ సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో డాక్టర్లు ఇంటింటికి వెళ్ళి ఫీవర్, డెంగ్యూ, టైయిఫైడ్‌ల పై పరీక్షలు నిర్వహించారు. ఈ సర్వే డివిజన్‌లోని ఆనేక నివాసాలలో కొనసాగింది. విషజ్వరాలు ఎదుర్కొంటున్నవారు సమీప బస్తీదవాఖానా, ప్రాథమిక వైద్యశాల, కింగ్‌కోఠి ఆసుపత్రికి వెళ్ళి చికిత్సలు పొందాలని డాక్టర్లు రోగులకు సూచించారు. ఈ సందర్భంగా ముత్యాలబాగ్ బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ జ్వరం వచ్చిన తరువాత ఐదురోజుల్లోగా తగ్గకపోతే డెంగ్యూ నిర్ధారణకు ఎలిసా ఐజిఎం పరీక్ష చేయించుకోవాలన్నారు. ఐదు రోజులలోపు ఎన్ఎస్ 1 తో డెంగ్యూ ఉందో లేదో తెలుసుకోవచ్చునని చెప్పారు. జ్వరం వస్తే పారాసిట్‌మాల్ తప్ప మరే ఇతర మందులను వైద్యుల సూచన లేకుండా ఇతర మందులు వాడరాదని తెలిపారు. అంతేకాకుండా తమతమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే దోమలు కాటు వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, డిఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ, మలేరియా విభాగం సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, స్టాఫ్ నర్సులు కృప, కవిత, లక్ష్మి, భవాని, అశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న డాక్టర్ల బృందం

ఫిజియోథెరపీ డే సందర్భంగా అవగాహనవాక్

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : ప్రపంచ ఫిజియోథెరఫీ దినోత్సవం సందర్భంగా గురువారం బంజారాహిల్స్‌లోని కెబిఆర్ పార్కువద్ద ఆవగాహన వాక్ నిర్వహించారు. సువిధ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవాక్‌లో సినీతారలు, బుల్లి తెరనటులు ప్రభాకర్, నిరుపమ్, సొహెల్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు ముఖ్యఅతిథిగా హాజరై వాక్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ యాంత్రిక జీవన విధానంలో చాలామందికి శారీకశ్రమ ఉండటం లేదని దీనివల్ల శరీరంలో ఎన్నో మార్పులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా రోజు గంటపాటు వ్యాయామం చేయాలని సూచించారు. డాక్టర్ స్వాతిరెడ్డి మాట్లాడుతూ ఈఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫిజియోథెరఫీడే సందర్భంగా ఆస్టియో ఆర్థరైటిస్ అనే అంశాన్ని ప్రధానంగా తీసుకుందని తెలిపారు. ఈఅంశంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నవయస్సులో చాలమంది యువత వివిధ రకాల నొప్పుల భారిన పడుతున్నారని వారు తమ ఆరోగ్యాన్ని ఏవిధంగా కాపాడుకోవాలో ఎటువంటి వ్యాయామాలు చేయాలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోడాక్టర్ ప్రణీత్‌రెడ్డి, మంగారెడ్డి, పుల్లారెడ్డి, వంశీధర్‌రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టను ఆదర్శ డివిజన్‌గా మార్చేందుకు చర్యలు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. గురువారం అడ్డగుట్ట డివిజన్‌లోని కొండారెడ్డి పార్కు వద్ద కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె పర్యవేక్షించారు. డిప్యూటీ స్వీకర్ పద్మారావు గౌడ్ సహకారంతో అడ్డగుట్ట డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా మార్చేందుకు తనవంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మనోహర్, పొన్నాల రాజు, వసంత, మహ్మద్, గౌస్, శివ శంకర్, నరి ్సంగ్, అమర్, అయోధ్య, ప్రవీణ్,శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న లింగాని ప్రసన్న

'బంగారు తెలంగాణలో ప్రమాదపు అంచున ప్రజా ఆరోగ్యం' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజారోగ్యం ఆందోళనకరంగా మారిందని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. ప్రజా ఆరోగ్యం ప్రమాదపు అంచుల్లో ఉందని అన్నారు. గురువారం టడిపి నగర కార్యాలయంలో 'బంగారు తెలంగాణలో ప్రమాదపు అంచున ప్రజా ఆరోగ్యం' పుస్తకాన్ని పి.సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు. నిన్న నీమ్స్ డైరెక్టర్ మనోహర్ గుండెపోటుకు గురై అదే ఆసుపత్రిలో కాకుండా కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడం ప్రజలందరు గమనిస్తున్నారని అన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పి.సాయిబాబా

శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న వెంకన్న

ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావాలి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : ఆర్టీసి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సికింద్రాబాద్ రీజినల్ మేనే జర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. సికింద్రాబాద్ జెబిఎస్‌లో ఆర్టీసి ఉద్యోగులకు నిర్వహించిన ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం అనే అంశంపై శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసిలోని వివిధ డిపోలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలన్నారు. అధికారుల ప్రణాళిక కార్యచరణ అమలు వంటి విధానా ల ఫలితంగా ఆ సంస్థలో జరుగుతున్న నష్టాలను దక్కించుకొని ఆదాయం పెంపుకు పాటుపడాల న్నారు. సిబ్బంది వృత్తినైపుణ్యం పెంపు, ప్రయా ణికులకు సంతృప్తికర సేవలు రాబడిని పెంచడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పనిచే యా లన్నారు. నెల రోజుల పాటు జరిగే శిక్షణలో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రయాణికులు కోరుకునే సురక్షి తమైన ప్రయాణం, నమ్మకమైన సేవ లను అం దించాలన్నారు. సికింద్రాబాద్ డివిఎం అపర్ణ కళ్యాణి, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాం మోహన్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) సుఖేంద ర్ రెడ్డి పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన టీవిడబ్ల్యూజె

నిజాంపేట్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని గురువారం నూతనంగా ఎన్నికైన టీవిడబ్ల్యూజె కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది బాలరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాదికారి శే షా రెడ్డి, కల్కిమూర్తి, రాజేందర్,శ్రీను ఉన్నారు.

ఎస్ఐ-కానిస్టేబుల్ ప్రిలిమనరీలో ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లలో అన్యాయాన్ని ఖండిస్తున్నాం - గిరిజన లంబాడీల ఐక్యవేదిక

నాంపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లను తుంగలోతొక్కుతూ భారత రాజ్యాంగానికి, రిజర్వేషన్ల వెసులుబాటుకు తూట్టుపొడిచే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం, ఇటీవలి ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమనరీ పరీక్షలో ఎస్సీ ఎస్టీ అభ్యు ర్థులకు రిజర్వేషన్ల అమలులో జరిగిన తీవ్ర అన్యాయాన్ని గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్రాధ్యక్షుడు డా. రాజ్‌కుమార్ జాదవ్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిజర్వేషన్ల అమలు విషయంలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2016, 2018 లలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఓసిలకు 80, బిసిలకు 70, ఎస్సీ ఎస్టీలకు 60 క్వాలిఫైయింగ్ కటాఫ్ మార్కులు ఎలాంటి నెగెటివ్ మార్కులు లేకుండా ఉండగా ఈ మధ్యకాలంలో ఇచ్చిన నోటిఫికేషన్లో ఒకవైపు నెగెటివ్ మార్కులు, మరోవైపు అందరికీ ఎటువంటి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఒకే కటాఫ్ 60 క్వాలిఫైయింగ్ మార్కులుగా నిర్ణయించడం వల్ల ప్రాథమిక దశలోనే లక్షలాది ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యా యం జరుగుతుందని ధ్వజమెత్తుతూ ఇది రిజర్వేషన్ స్ఫూర్తికి, బడుగు వర్గాలకు రాజ్యాంగం కల్పిం చిన వెసులుబాటుకు విరుద్ధమని, ఓసీలకు 20, బిసిలకు 10 మార్కులు తగ్గించి ఎస్సీ ఎస్టీలకు ఒక్క మార్కు కూడా తగ్గించకుండా వారికి తీవ్ర నష్టం కలిగించడాన్ని తమ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య, రాష్ట్ర సమన్వయకర్తలు గుగు లోతు రమేష్‌నాయక్, దారావత్ వీరస్వామిలతోపాటు సిద్ధార్థజాదవ్, ప్రవీణ్‌నాయక్, నరేందర్‌నా యక్, శ్రీనివాస్, సాయిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న రాజ్‌కుమార్‌జాదవ్, రమేష్‌నాయక్,

తార్నాక : ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో ఎస్సీ, ఎస్టీలను తీవ్ర అన్యాయం జరుగుతుందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్‌నాయక్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ.యూలో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లలో ఫైనలియర్ చదవుతున్న విద్యార్థులకు, డిగ్రి ఫెయిల్ అయిన విద్యార్థులకు అర్హత కల్పించేవారని ప్రభుత్వం ప్రస్తుతం ఈ నిభందనను తుంగలోకి తొక్కారని ఆరోపించారు. దీంతో ఎంతో మంది అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. నోటిఫికేషన్‌లో జులై 1 2022 వరకే డిగ్రి పాసై ఉండాలనే నిభందనతో చాలా మందికి అన్యాయం జరుగుతుందన్నారు. విధ్యార్థుల బౌవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని పాత నిబందనను కొనసాగించాలని శరత్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శరత్‌నాయక్

నవంబర్ 6న 'ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్' - పోస్టర్ ఆవిష్కరించిన సినీ హీరో సుమన్

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : ఆల్ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ నవంబర్ 6 గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తైకా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ పి.అశోక్‌కుమార్ చక్రవర్తి తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సినీహీరో సుమన్ తల్వార్, గోవర్ధన్ చేతుల మీదుగా కార్యక్రమ బ్రోచర్, కప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరోసుమన్ మాట్లాడుతూ కరాటే మానవజీవితానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆత్మరక్షణకొరకు మహిళలు, విద్యార్థినీలు నేర్చుకోవాలన్నారు. అలాగే మార్షలన ఆర్ట్స్ చేసేవారి వయస్సును కూడా గుర్తుపట్టడం కష్టమని అందుకు తానే ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సుమన్, అశోక్‌కుమార్, గోవర్ధన్ తదితరులు

గణపతి మండపాల వద్ద పూజలు, అన్నదానం

అన్నదానంలో పాల్గొన్న కె.ఎం ప్రతాప్

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పూజలు చేస్తున్న సంతోష్ యాదవ్, సుధాకర్

పూజల్లోపాల్గొన్న పులిగోళ్ల శ్రీనువాస్ యాదవ్

పూజలో పాల్గొన్న పి.మమతసంతోష్‌గుప్త

డీసీపీ రాజేష్‌చంద్రను సత్కరించిన దృశ్యం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలో గణేష్ మండపాలను గురువారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కె.ఎం ప్రతాప్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. 9రోజుల అనంతరం జరగబోయే నిమజ్జన కార్యక్రమంలో భక్తులందరూ సంయమనం పాటించి శాంతి యుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొంపల్లి మున్సిపాలిటీ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారన్నారు. చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

నిజాంపేట్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద ఆచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వేలంపాటలో బొర్రా వెంకటేష్ లడ్డూను రూ.5,12,116 లక్షలకు దక్కించుకున్నాడు. ఈ వేలం పాటలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు సురేష్‌రెడ్డి, కొలన్ రవీందర్‌రెడ్డి, చిట్ల దివాకర్, పాల్గొన్నారు.

అప్జల్‌గంజ్ : వినాయక ఉత్సవాల ను పురస్కరించుకుని నాంపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల్లో సిహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. టిఆర్ఎస్ నాయకులు ప్రమోద్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

గన్‌ఫౌండ్రి : వినాయక ఉత్సవాలనుపురస్కరించుకుని డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాలల్లో గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలోభక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాంకోఠి గణేష్ టెంపుల్లో గ్రేటర్ హైదరాబాద్ నకాష్‌సంఘం అధ్యక్షులు మహేష్‌వర్మ ప్రత్యేక పూజలు చేశారు.

అడ్డగుట్ట : మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజల్లో ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఈఓ సుధాకర్, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు చొల్లేటి రమేశ్, నర్సింగ్,సందీప్, అశ్వక్ యాదవ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని ఎన్ఎస్.జి.ఎఫ్ అధినేత, టిఆర్ఎస్ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్‌లోని పికెట్, బొల్లారం, ఓల్డ్ గాంధీ నగర్, బాలంరాయి, సంజీవయ్య నగర్ ప్రాంతాల్లో ప్రతిష్టించిన శ్రీగణేష్ పౌండేషన్ సంస్థ చైర్మన్, టిఆర్ఎస్ నాయకుడు ఎన్.శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యూసుఫ్‌గూడ : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పర్వత్‌నగర్ ఫేజ్2లోని శ్రీ లక్ష్మీగణపతి గణేష్ మండపంలో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ జిల్లా ఓబీసీ కార్యదర్శి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు విజయ్, కార్యదర్శి బొంతు హరికృష్ణ, రాగివెంకటేష్, శివయాదవ్, కాశెన్న, ఎల్ హైమావతి, వెంకటేష్, లింగమ్, కృష్ణ, ఆంజనేయులు, రమాదేవి, కౌశల్యా, భాగ్య, శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను ఉపయోగించుకోవాలి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఉమామహేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య సేవలకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ డబ్బులు వృధా చేసుకోకుండా బస్తీ దవాఖానలను వినయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, వైస్‌చైర్మన్ గంగయ్యనాయక్, కౌన్సిలర్ సన్న రవియాదవ్,పాక్స్ చైర్మన్ నరేందర్‌రాజు పాల్గొన్నారు.

వివేకానంద్‌కు రక్త పరీక్ష చేస్తున్న వైద్యురాలు

పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ సహాయపడాలి

మెహిదీపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు సహాయపడుతూ వారిని ప్రోత్సహించాలని కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సతీమణి గంగాపురం కావ్యారెడ్డి కోరారు. గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ సహకారంతో గురువారం విజయనగర్‌కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగాపురం కావ్యారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నోట్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లోనే ప్రతిభదాగి ఉంటుందని వారిని ప్రోత్సహించినప్పుడే ప్రతిభావంతులు బయటకు వస్తారన్నారు. దేవర కరుణాకర్ సహకారంలో పేద విద్యార్థులకు ఉచిత నోట్‌పుస్తకాలను అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ విజయనగర్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ఆనంద్ సీనియర్ నాయకులు గంగాధర్, అనీల్, సంపత్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, రజిణి ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కావ్యారెడ్డి

భారత్ జోడో యాత్ర రాజకీయ ఉద్దేశం కాదు
- టీపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : భారత్ జోడో యాత్ర రాజకీయ ఉద్దేశం కాదని కేవలం దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం మాత్రమేనని టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. టిపిసిసి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకి సంఘీభావంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో నర్సాపూర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి బాలానగర్‌లోని పీజేఆర్ విగ్రహం వరకు సంఘీభావ యాత్ర జరిగింది. ఈ సందర్భంగా శ్రీరంగం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో భారత్ జోడో యాత్ర కన్యా కుమారి నుంచి కాశ్మీర్ దాకా భారతదేశ ప్రజలందర్నీ ఏకం చేయటం కోసం అని అన్నారు. అన్ని కులాలు, అన్ని మతాల, అన్ని వర్గాలను కలిపిందే భారతదేశం అని, ఇలాంటి భారతదేశాన్ని మతపరంగా వేరు చేసి చీల్చే విధంగా బిజెపి కుట్ర చేస్తుంటే ఈ కుట్రని బహిర్గతం చేయటం కోసం ఈ కుట్రని ప్రజల్లోకి తీసుకెళ్లటం కోసం ఈ యాత్రను రాహుల్‌గాంధీ ప్రారంభించారని తెలిపారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం ఈడీ కేసులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కేసులు, సిబిఐ కేసులు ఇవన్నీ కూడా అన్ని రాజకీయ వ్యవస్థల్ని ప్రమేయం చేసి అన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాహుల్‌గాంధీ ప్రజలకు తెలియజేయాలని యాత్ర చేపట్టారని తెలిపారు. ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఈ భారతదేశాన్ని భిన్నత్వంలో ఏకత్వం అని నిరూపించాలని అన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో భారత్ జోడో యాత్ర ప్రారంభమయ్యిందని అన్నారు. రాహుల్‌గాంధీకి మద్దతుగ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి సంఘీభావంగా పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, రమేష్‌ముదిరాజ్, రాజుముదిరాజ్, నవీన్‌గౌడ్, మధుగౌడ్, సామ్యూల్, ప్రసన్నకుమార్, మహేందర్, క్రిష్ణరాజ్‌పుత్, జహంగీర్, షాదుల్లా హుస్సేన్, అస్లాం, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

యాత్రకు సంఘీభావం తెలుపుతున్న శ్రేణులు

పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలి
- కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : అత్యవసర సమయాల్లోనే కాకుండా ప్రతినిత్యం పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ అన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ దుస్తులు, కిట్లతో పాటు నూతన చెత్త డబ్బాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వెలకట్టలేని సేవలు అందిస్తూ కరోనా సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టారని అన్నారు. కార్మికులు కూడా రక్షణ పరికరాలు వినియోగించుకోవాలని కోరారు. రాత్రనక పగలనక రోడ్లు, వీధులను శుభ్రం చేస్తున్న కార్మికులకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్త తరలించే సిబ్బందికి మాత్రమే అందజేయాలని కోరారు. ప్రస్తుతం అందజేస్తున్న చక్రాలతో కూడిన చెత్త డబ్బాల వల్ల పారిశుద్ధ్య కార్మికులకు కొంతమేర శ్రమ తగ్గి చెత్తను తరలించడం సులభమవుతుందని హేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో సూపర్‌వైజర్ ధన్‌రాజ్, ఎంటమాలజీ విభాగం సూపర్‌వైజర్ శ్రీనివాలు పాల్గొన్నారు.

కిట్లను, చెత్త తరలించే డబ్బాలను అందజేస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీటిని నివారించేం దుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు న్నదని అంబర్‌పేట ఎ మ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ లోని రామకృష్ణనగర్ పార్కు ప్రాంగణంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ నాలు గు ఇఎఫ్ఎల బృందాలకు సర్కిల్ డిసి వేణుగోపాల్‌తో కలిసి ఎమ్మెల్యే హెల్త్ కిట్లను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణంలో ఆనేక మార్పులు చోటు చేసుకున్నాయని దీంతో సీజనల్ వ్యాధులు ముప్పెట దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా ప్రభుత్వం ఇంటింటి జ్వర సర్వేను నిర్వహిస్తున్నదని చెప్పారు. జ్వర సర్వేలో ఎక్కడైన డెంగ్యూ కేసులు నమోదు అయినట్లయితే ఆ ఇంటి చుట్టు ప్రక్కల వంద మీటర్ల వరకు సర్వే చేసి అందరిని అప్రమత్తం చేయడం జరుగుతున్నదన్నారు. నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో జిహెచ్ఎంసి, వైద్య, ఆరోగ్య సిబ్బంది జ్వర సర్వేను చేపట్టారని తెలిపారు. ఎంటమాలజీ సిబ్బంది కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే వారికి తగినన్ని హెల్త్ కిట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ చీఫ్ డాక్టర్ రాంబాబు, అంబిక, రాఘవేందర్, వెంకటయ్య, కిషన్‌నాయక్, టిఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్, శివాజీయాదవ్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

సామూహిక నిమజ్జనం, ఊరేగింపునకు పాతబస్తీలో అన్ని ఏర్పాట్లు సిద్ధం

చార్మినార్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : శ్రీ గణేష్ సామూహిక నిమజ్జనం ఊరేగింపుకు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం శ్రీ గణేష్ నిమజ్జనం సామూహిక ఊరేగింపు జరుగునున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి, పోలీస్, రెవిన్యూ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు పాతబస్తీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ శుక్రవారం ఉదయం పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి బాలాపూర్ నుంచి పాతబస్తీలోని అలియాబాద్, శాలిబండ, చార్మినార్ ప్రాంతాలలో శ్రీ గణేష్ నిమజ్జనం ఊరేగింపు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా నగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేశామని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరపుకుని తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని ఆయన కోరారు. శ్రీ గణపతి ఉత్సవాలు సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలోని సంతోష్‌నగర్, మీర్‌చౌక్, చార్మినా ర్, ఫలక్‌నుమా డివిజన్ల పరిధులలో దాదాపు 1700 గణేష్ విగ్రహాలను నెలకొల్పారు. పాతబస్తీలోని అన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మొహరింప చేశారు. దాదాపు 2500 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

చార్మినార్ పరిసర ప్రాంతాలలో సిపి సి.వి.ఆనంద్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

ఆలయ ధర్మకర్తగా డాక్టర్ వెంకటరమణ ప్రమాణస్వీకారం

చిక్కడపల్లి : ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయ పునరుద్దరణ కమిటీ దర్మకర్తగా డాక్టర్ ఎన్.వెంకటరమణ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవలనే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనీల్‌కుమార్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ధర్మకర్తగా ఆలయం ఈఓ లక్ష్మారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు. డాక్టర్ ఎన్.వెంకటరమణ మాట్లాడుతూ తనకు ఆలయం సభ్యుడిగా అవకాశం కల్పించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు.

పేరు : కె సాయిచరణ్ తేజ్
తల్లి, దండ్రులు : మమత, రవి
ఊరు : కవాడిగూడ, హైదరాబాద్

పూజల్లో పాల్గొన్న వెంకటేశ్వరరావు

గణపతికి ప్రత్యేక పూజలు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : వినాయక చవితి పూజల్లో భాగంగా కూకట్‌పల్లి డివిజన్, దయారుగూడలో అంబేద్కర్ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన ఎలుక వాహనుడికి గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం తెరాస సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలు నియోజకవర్గ ప్రజలందరికీ శుభాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక భక్తి మండలి సభ్యులు బచ్చలి వినోద్, హరి, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం. నిట్ నెం.24/EE/Div-19/SLPZ/GHMC/2022-23, తేదీ: 08.09.2022
పనుల సంఖ్య: 1 నెం. సివిల్ పని. అంచనా విలువ లక్షలలో: 16.50. డౌన్‌లోడింగ్ ప్రారంభ మరియు ముగింపు తేదీ: 09.09.2022న మ.2.00గం.లు. 12.09.2022న మ.2.00గం.లు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, GHMC,శ్రీ యు.రాజేకుమార్, 99635-50654. మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, DIV-19 (SLPZ), GHMC.
DIPR.No.6607-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఐటమ్ క్ర.సం.1, నిట్ నం.ఇ-టెండర్ ప్రకటన నిట్ నం.24/CTO/GHMC/2022-23, తేదీ: 08.09.2022, పని పేరు: GHMC పరిధిలో డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ & ట్రాన్సఫర్ (DBFOT) ప్రాతిపదికన (ప్యాకేజ్-1 నుండి 6) ఎంపిక చేసిన ప్రదేశాలలో, ప్రకటన స్ట్రీట్ ఏర్పాటుతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ పరిసరాల అభివృద్ధి కొరకు RFP, బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: ప్రారంభ తేదీ, సమయం: 12.09.2022 మ.12.00 గం. నుండి, ముగింపు తేదీ, సమయం: 26.09.2022 మ.12.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి కార్యాలయం, 6వ అంతస్తు, GHMC, బుద్ధభవన్, సికింద్రాబాద్, శ్రీ కె. అజయ్ CTO, GHMC సంప్రదించవలసిన నం: 040-29880748, సంబంధిత అధికారి, చిరునామా: చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, GHMC, ఫోన్ నం: 040-29880748. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.telangana.gov.in పద్ధ చూడవచ్చును.
సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
DIPR.No.6619-PP/CL/Advt/1/2022-23, తేదీ: 08.09.2022

శ్రీ అక్కన్న మాదన్న మందిరంలో వైభవంగా గణేష్ వేడుకలు

పూజలో పాల్గొన్న ఎస్.పి క్రాంతి కుమార్

చార్మినార్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : పాతబస్తీ హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటి ఆధ్వర్యంలో మందిరంలోని ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయకుడికి కమిటి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్‌తో పాటు పలువురు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి ప్రతి నిధులు ఎ.సతీష్ కుమార్, ఎం. వినోద్ కుమార్, జి.రాజు, సుధీర్‌తో పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి
- మల్లారెడ్డి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలని, విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు రాష్ట్ర కార్మిక మంత్రి సి. హెచ్.మల్లారెడ్డి,మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీని వాస్‌లు తెలిపారు. బో యిన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు వేడుకల్లో వారు ప్ర సంగించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
O.S.No. 610 of 2019
Between:-
Venna Santhosh Reddy ...Plaintiff
And
Smt. Kotla Laxmamma and Others ...Defendants
1. Smt. Ch.Bhagyamma @ Siga Bhagyalaxmi, Aged about 37 Years, Occ: Business, R/o.H.No.3-6, Thukkuguda Village, Maheshwaram Mandal, R.R.Dist.
2. K.Shivaraj, S/o. Kistaiah, Aged about 67 years, Occ: Retd.Employee, R/o.H.No.18-9-105, Chandrayangutta, Keshavagiri, Hyderabad
3. P.Narsimha, S/o.Laxmaiah, Aged about 67 years, Occ: Pvt. Service, R/o. H.No.5-88, Karmanghat, Saroornagar Mandal, R.R.District
4. P.Shanker, S/o.Balaiah, Aged about 67 years, Occ: Pvt.Service, R/o. H.No. 2-77, Karmanghat, Saroornagar Mandal, R.R.District
5. A.Balachandra, S/o. A.Laxmaiah, Aged about 63 years, Occ: Business, R/o.H.No.18-3-401/15, Kandigal Gate, ...Defendant No.2 to 6
Take notice that the Plaintiff filed the above Suit for Declaration declaring the Plaintiff as absolute owner of the Suit Schedule Property and to declare the Regd.Saledeeds as null and void and for Perpetual Injunction and the suit is stands posted to 26/09/2022. You are hereby directed to appear before the above said Court on 26/09/2022 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(BY ORDER OF COURT)
Sd/- M/s. K. Raja Reddy, A.V. Sujith Kumar, Advocates, Hyd.
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT : MALKAJGIRI
O.S. No. 1235 of 2014
Between:-
Smt. P.Krishna Veni & Others ...Plaintiffs
AND
K. Narender Chari & Others ...Defendants
To,
13. KACHUKOMMULA JYOTHI, W/o K. Babu, aged about 26 years, Occ: Pvt. Employee, R/o H.No. 1-60/3, Amedkar Nagar, Keesara Village & Mandal, R.R.District. ...Defendant No.13
Whereas the plaintiff has filed the above suit for Partition and Separate Possession, against defendants, in which the Hon'ble Court was passed orders to serve substitute service of summons to the defendant No.13 in the above suit. Hence you are here by directed to be present before the Court on 26.09.2022, at 10.30 A.M., either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.
(BY ORDER OF THE COURT)
Sd/- M/s. T.KIRAN KANTH REDDY, K. ANJI REDDY, Advocates
H.No.11-15-146/1, Ground Floor, Sai Ayyappa Nilayam, J.B.Colony, Road No.3, Saroor Nagar, Hyderabad-35
Phone No: 73069 55129

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS, AT HYDERABAD
ABR.CF.No. 147 of 2022
Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd. Tarnaka Branch, Rep by its Foreman/Branch Manager. ...Petitioner/Disputant
And
Mrs. B.Nagamani and Others. ...Respondents/Opponents
Opponent No:1
Mrs. B. Nagamani, W/o V.Ganesh, DOB: 03.02.1984, W/as: Staff Nurse, PHC, Addagudur (PO), Addagudur (Mandal), Yadadri, Yadadri-Bhongir Dist-508115. R/o H.No.1-162/30, Mallikarjuna Nagar, Valigonda, Yadadri-Bhongir Dist-508115. Previous, R/o H.No.5-290/1, Beside Teja Hospital, Potaigadda, Mothkur, Yadadri-Bhongir District 508115.
Opponent No:2
Mrs. P. Elizabeth, W/o CH. Bala Swamy, DOB: 02.07.1969, W/as: M.P.H.A(F), P.H.C., Addagudur (PO), Addagudur (Mandal), Yadadri, Yadadri-Bhongir Dist-508115. R/o H.No.1-70, Govindapuram, Addagudur(M), Yadadri-Bhongir District 508115.
Opponent No:3
Mrs. S. Vanajatha, W/o A. Satyanarayana Reddy, DOB: 15.03.1966, W/as: A.P.M.O, P.H.C., Addagudur (PO), Addagudur (Mandal), Yadadri, Yadadri-Bhongir Dist-508115. R/o H.No.14-64, Ram Nagar, Atmakur, Near Govt Hospital, Yadadri-Bhongir District 508115.
Opponent No:4
Mr. Y. Ram Chandru, S/o Y. Venkataiah, DOB: 28.08.1973, W/as: M.P.H.S(M), P.H.C., Addagudur (PO), Addagudur (Mandal), Yadadri-Bhongir Dist-508115. R/o H.No.7-89/46, Nehru Nagar, Mothkur Road, Near Patanjali Shop, Thirumalgiri, Suryapet Dist-500000.
Opponent No:5
Mrs. V. Ganesh, S/o V. Anjaiah @ Ramanjaneyulu, DOB: 08.02.1981, Occ: RMP Doctor, Podichedu(M), Mothkur, Yadadri-Bhongir Dist-508115. R/o H.No.1-162/30, Mallikarjuna Nagar, Veligonda, Yadadri-Bhongir Dist-508115. Previous R/o H.No.5-290/1, Potaigadda, Teja Hospital Lane, Mothkur, Yadadri-Bhongir Dist-508115.
Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.5,01,598/- (Rupees Fivel Lakhs One Thousand Five Hundred Ninety Eight Only) and the same is Posted to 20.09.2022 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Red Hills at Hyderabad at 11.00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO.298 OF 2022
BETWEEN:
A.Ravindranath & Others .....Plaintiffs
AND
The Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District & another. .....Defendants
To
All Concerned ....Defendant No.2
NOTICE
That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Smt. A.Naga Sree W/o. A.Ravindranath who died intestate on 15-04-2008 due to ill-health by leaving behind the Plaintiffs as her legal heirs and successors to succeed her estate against you and others and the said suit is posted on 23-09-2022 for objections. If any person or persons is/are having any objections he/she/they amy appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 23-09-2022 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.
SCHEDULE OF PROPERTY
All the piece and parcel of Open Land bearing Plot No.463 (Southern Part) admeasuring 200 Sq Yards or 167.21 sq. meters, in Survey No.699, Situated at Koheda Village, Abdullapurmet (Previously Hayathnagar) Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: Part of Plot No.463, SOUTH: 33' Wide Road, EAST: Part of Plot No.462, WEST: 33' Wide Road.
(BY ORDER OF THE COURT)
M.REMESH, M.SHANKARAIAH, CH.BAL REDDY, Advocates, Chamber of Laywers Collective, L.B.Nagar, Hyderabad.
Counsel for the Plaintiffs
Phone No.9848272998.

IN THE COURT OF THE HON'BLE iii JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :HYDERABAD:
OS NO. 660/ 2022
Between:
State Bank of India, PBB Hyderabad, Public School Branch, 7-1-58, Concorse Building, opp: Meridian Plaza, Ameerpet, Hyderabad Rep. by its Chief Manager. ... Plaintiff
AND
Mrs. Devasari Sabitha .... Defendant
To
Mrs. Devasari Sabitha, W/o Late Devasari Prahalad, H.No. 16-1-553/12/A, Saidabad, near Life Style Aparts,Hydeabad- 500 059
Take notice that the above named plaintiff instituted the suit against you for recovery of Rs 9,75,295-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 20-09-2022 at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.
By order of the Court.
MS. D.K LAKSHMI KUMARI, Flat No.201, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code- 500 039.
Counsel For Plaintiff

PUBLIC NOTICE
My client Mr. Chavan Krishna S/o Late Chavan Pandu has entered into an agreement of sale dated 19th January, 2022 with Smt. Varri Mallika W/o Sri. V. Nagabhushana to puchase all that piece and parcel of newly constructed house on Plot No.42, admeasuring 167 Sq.yards or equivalent to 139.63 Sq.meters having plinth area of 1023 sft with RC in Survey No.313 part, 321 part and 322 of "Treasure Enclave" situated at Nadergul Village, Balapur Revenue Mandal, RR district, under Badangpet Municipality, Telangana State. My clients are intending to get registered the property within a short period of time. If any person or persons have not any right, title, interest or claim in the said property, they may contact the undersigned within five days from the date of publication along with all the original documents/papers in support of their claim. Failing which, my client shall proceed to complete the sale transaction and the objections shall not be entertained.
Sd/- R.A. Achuthanand
Advocate
H.No.1-1-651/7/1, Gandhi Nagar, Hyderabad-500380
Tel: 040-27613027

IN THE COURT OF THE HON'BLE XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. 403 OF 2022
Between:
1) Anand V Pandit and another ...Plaintiffs
AND
1) Hemanth Pandit and others ...Defendants
The members of the general public are hereby put to notice that the Plaintiffs Mr. Anand V Pandit and Mrs. Arundhati Kale have filed a suit O.S.No. 403 OF 2022 on the file of Hon'ble XXVI Addl. Chief Judge, City Civil Court, Hyderabad seeking declaration as legal heirs/legatees of the properties in view of Will executed by Late Smt. Usha S. Pandit dt.01.11.2013. If any member of the general public has any objection to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed Advocate before the Hon'ble the XXVI Addl. Chief Judge, City Civil Court, Hyderabad on 28.09.2022 at 10.30 A.M. and place their objections if any. In absence thereof, the court shall proceed to decide the matter based on the material available on record.
//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/- SUNIL GANU
Advocate
M/s Ganu & Co., Advocates
201-202, 3-5-874/A. Vipanchi Estates, Hyderguda, Hyderabad 500029

PUBLIC NOTICE
The general public is hereby informed that my clients intend to purchase the under mentioned property from Smt. Pallavi Vivek Rao W/o. Sri. Vivek Rao R/o. Flat No.703, Block-6, Hill Ridge Springs, Gachibowli, Rangareddy, Telangana-500032 and has paid advance sale consideration.
SCHEDULE OF PROPERTY
All that the open Plot No. Open Land bearing Plot No.5 admeasuring 266.66 Sq.Yards & Plot No.6 admeasuring 266.66 Sq Yards, Total admeasuring 533.32 Sq Yards, or 445.0 Sq Metres, forming part of Sy.No.s. 13 Part, 14, 16 Part, 17, 18 Part, 32 Part, 33 Part and 34, situated at "TPS Chamundipatnam Colony, Colony Phase-I, of Kundanpally Village, under the limits of the Dammaiguda Municipality, Keesera mandal, Medchal Malkajgiri, Telangana in the Registration District of Medchal Malkajgiri and Sub-Registrar of Keesera and bounded as follows: North: Plot No. 4 and 7, South: 50' Wide Road, East: 30' Wide Road, West: 30' Wide Road.
Any person/persons having any objection for the sale transaction may contact the undersigned with relevant documents within one week from today. Any objection made thereafter will not be binding my clients.
Sd/- ARUN KUMAR
Advocate
H/o.1-5-568/26, Suryanagar Colony, Near

బాలాపూర్ గణపతి సేవలో ప్రజా ప్రతినిధులు

గణేషునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కవిత తదితరులు

ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: సుప్రసిద్ధ బాలాపూర్ గణనాథుడిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకోవడానికి రావడంతో పూజారులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె మండపంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, జిల్లా టిఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి సన్మానించి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ఎంపి కోమటిరెడ్డి పూజలు... బాలాపూర్ వినాయకుడికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి వినాయక మండపాన్ని సందర్శించిన ఆయనకు బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గణేషునికి పూజలు చేశారు. ఆ తర్వాత ఉత్సవ నిర్వాహకులు సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ఎంవిఎస్ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకదుర్గకు ఉత్తమ ఇంజనీరింగ్ టీచర్ పురస్కారం

కనకదుర్గకు అవార్డు అందజేస్తున్న జెఎన్‌టియు వైస్‌ఛాన్స్‌లర్ నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రముఖమైన నాదర్‌గుల్ ఎంవిఎస్ఆర్ కాలేజీకి చెందిన ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కనకదుర్గకు ఉత్తమ ఇంజనీరింగ్ టీచర్ అవార్డు లభించింది. గత ముప్పై సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విద్యను బోధిస్తూ వేలాది మంది ఉత్తమ ఇంజనీర్లు కావడానికి కృషి చేసిన ఆమెను ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) తెలంగాణ రాష్ట్ర సెంటర్ వారు ఉత్తమ ఇంజనీరింగ్ బోధకురాలిగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్‌లోజరిగిన కార్యక్రమంలో జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి, జెఎన్‌టియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.జయలక్ష్మి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) తెలంగాణ రాష్ట్ర సెంటర్ ఛైర్మన్ బ్రహ్మారెడ్డి,కార్యదర్శి ప్రొఫెసర్ వెంకట సుబ్బయ్య తదితరులు ఆమెను సన్మా నించి అవార్డును అందజేశారు. అయితే ఉత్తమ ఇంజనీరింగ్ టీచర్ అవార్డు గ్రహీత కనక దుర్గను ఎంవిఎస్ఆర్ కాలేజీ ఛైర్మన్ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.కృష్ణకుమార్, కోశాధికారి సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌జిఎస్ మూర్తిలు అభినందించారు.

స్వాగత వేడుకకు ఎన్వీఎస్ఎస్‌కు ఆహ్వానం

మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు ఆహ్వానం పత్రిక అందజేస్తున్న ఉత్సవ కమిటి నేతలు గొరిగె వెంకటేష్ తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదిన ఉప్పల్ చౌరస్తాలో నిర్వహించే వినాయక స్వాగత వేదిక వద్దకు రావాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌లకు గురువారం భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖకన్వీనర్ గొరిగె వెంకటేష్, తీగ విఠల్‌రావు, మార్నెని ఫణీందర్, పంజాల శ్రవణ్ ఆహ్వాన పత్రిక అంద్జేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ చౌరస్తాలో ఈనెల 9వ తేదిన భారీ ఎత్తున స్వాగత వేదిక ఏర్పాటు చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి తరలివెళ్లే వినాయకుడి విగ్రహాలకు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ కమిటి నేతలు పాల్గొన్నారు.

అర్హులందరికి అసరా పథకం కార్డులు : బేతి

ఫించన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీతప్రవీణ్ తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని నివసిస్తున్న అర్హులైన వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అసరా కార్డులు అందజేస్తుందని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అసరా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని,వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఫించన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ గీత మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అసరా పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి విడతల వారిగా కార్డులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, టిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గరిక సుధాకర్, కె.జగన్, కొండల్‌రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

నందిహిల్స్‌లో వినాయక లడ్డూ వేలాలు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నందిహిల్స్ గణేష్ చౌక్‌లో ప్రతిష్టించిన గణనాథుడి చేతిలోని లడ్డూ వేలంలో రూ.76,116లు పలికింది. ఈ లడ్డూను వేలం ధరావత్ డాక్టర్ సైదా, రమేష్ నాయక్ దంపతులు అందరి కంటే ఎక్కువ పాడి దక్కించుకున్నారు. అదే విధంగా మరో లడ్డూను వేలంలో కటిక లహరి, శిశుపాల్‌రెడ్డి దంపతులు రూ.30,116లకు కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకుడి ధోతీ వేలంలో పోల సరస్వతి, రమేష్ గుప్తా దంపతులు అందరి కంటే ఎక్కువ పాట పాడి రూ.15,116లకు పొందారు. ఈ కార్యక్రమాల్లో రామిడి నర్సిరెడ్డి, కాలనీ, వినాయక అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ తిరుమలనగర్, కోదండరామ్‌నగర్, వివేకానంద నగర్, శ్రీనగర్‌కాలనీ, న్యూగడ్డిఅన్నారం కాలనీలలో పర్యటించి వరదనీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అధికారులు, పోలీస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వరద ప్రభావం ఎక్కువగా ఉండే లోతట్టు ప్రాంతాల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా సహాయం చేయడానికి అందరం అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవానిప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వి.పి.ఆర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

అనాథ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్న విద్యావతివిజేందర్‌రెడ్డి

హయత్‌నగర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : వడ్డేపల్లి ప్రతాప్‌రెడ్డి(వి.పి.ఆర్) ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవాకార్యక్రమాలను కొనసాగించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి పెద్దఅంబర్‌పేట 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మృతిచెందిన తన తండ్రి ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం విజేందర్‌రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గురువారం చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పండ్లు అందించారు. కార్యక్రమంలో డెక్కన్ ఫౌండేషన్ ఛైర్మన్ మల్కన్న, పూజ, వినయ్‌పాల్ పాల్గొన్నారు.

నీట్‌లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

కుషాయిగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : విద్యార్థులలో పట్టుదలతో కష్టపడి చదివితే అనుకున్న గమ్యాన్ని సాధిస్తారని భాష్యం విద్యాసంస్థల ఇన్చార్జీలు మార్కండేయులు అంకమ్మరావులు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కే.ఆదర్శ్ ఆల్ ఇండియా 7వ ర్యాంక్, ఆశిష్ ఆలిండియా 80వర్యాంకు సాధించి తెలంగాణ పేరును ఆల్ ఇండియా స్థాయిలో మారుమోగించారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ అమరేశ్వర రావు ఆధ్వర్యంలో సన్మానించారు.

బడంగ్‌పేట్ గణపయ్య సబితారెడ్డి పూజలు

మహిళలతో కలిసి వినాయనికి పూజలు చేసిన మంత్రి సబితమ్మ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: వినాయడి శోభాయాత్ర, లడ్డూ వేలంలో ప్రసిద్ధి చెందిన బడంగ్‌పేట్ విఘ్నేశ్వరుడికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు భీమిడి స్వప్న జంగారెడ్డి, పెద్దబావి శోభఆనంద్‌రెడ్డి, లిక్కి మమతాకృష్ణారెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, సూర్లగంటి అర్జున్, మాజీ కౌన్సిలర్లు గౌర శారద సత్యనారాయణ, ఇంద్రపల్లి యాదగిరిలతో పాటు కర్రె బల్వంత్ తదితరులతో కలిసి మండపాన్ని సందర్శించిన ఆమె విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. అనంతరం శ్రీ వీరాంజనేయ భక్త సమాజం అధ్యక్షుడు గట్టు మహిపాల్ మంత్రిని సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టగళ్ళ సంతోష్, పెద్దబావి నాగనందీశ్వర్‌రెడ్డి, శ్యామల, సరిత తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావు ఎన్నిక హర్షణీయం

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే కూసంనేని సాంబశివరావు ఎన్నిక కావడం పట్ల సిపిఐ హైద్రాబాద్ సిటీ కౌన్సిల్ మెంబర్ సక్రిభాయి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సక్రిభాయి మాట్లాడుతూ కామ్రేడ్ సాంబశివరావు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని అన్నారు. సిపిఐ బలోపేతానికి ఆయన ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. సాంబశివరావు కృషిని, సేవలను గుర్తించిన సిపిఐ పార్టీ ఆయనను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

గణేష్ నిమజ్జనానికి స్వాగత వేదిక ఏర్పాటు

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: గణేష్ మండపాల నుంచి అశేష భక్త జనవాహినితో నిమజ్జనానికి బయలుదేరుతున్న భక్తులకు తాము స్వాగత వేదిక ఏర్పాటు చేసి ఘనస్వాగతం పలుకుతామని కొత్తపేట పివిటి మార్కెట్ ముందు గణేష్ నిమజ్జనఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి, ఫౌండర్ అధ్యక్షుడు గట్ల రవీంద్ర తెలిపారు. శుక్రవారం గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్వర్యంలో నిమజ్జనానికి తరలివెళ్తున్నా మహాగణనాథులకు భారీ ఎత్తున స్వాగత కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులకు ప్రసాదాలు,త్రాగడానికి మంచినీళ్ళు, కళాకారుల ప్రదర్శనలు ఉంటాయని, నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు.

రైతులకు పట్టా పాసు బుక్కులు ఇచ్చేంతవరకు పోరాటం : సిపిఎం

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బలిజగూడ గ్రామ సర్వే నెంబరు,55,56లో గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుని పంటలు పండించుకుని జీవిస్తున్న రైతులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పాసుబుక్కులు ఇవ్వలేదు. పాస్‌బుక్ లేకపోవడంతో రైతుబంధు, రైతు భీమా రాకుండా నష్టపోతున్నారు. అంతేకాకుండా ఆ భూమిని పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకోవడానికి కుట్ర చేస్తూ పాసుబుక్కులు రాకుండా చేస్తున్నారు. ప్రాణాలు పోయిన భూమిని వదిలేది లేదని రైతులు పట్టుదలతో ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ రైతుల భూములు పోకుండా, పాస్ బుక్‌లు వచ్చేంతవరకు వారికి ఎంత పెద్ద పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కుమ్మరిబస్తీ గణనాథుడి లడ్డూ రూ.1.15లక్షలు

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ కుమ్మరి బస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని భక్తి శ్రద్ధలతో నిమజ్జనం గావించారు. అంతకు ముందు గణనాథుడి లడ్డూను వేలం పాట నిర్వహించగా అభిలాష్‌రెడ్డి, వినిత్ లు రూ.1.15లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిల్వేరు అనిల్ కుమార్, సిల్వేరు శ్రీకాంత్, కుమార్, బాబు, అరవింద్, నవీన్‌రెడ్డి, చంటి, కళ్యాణ్, నాని, అఖిల్, వేమనరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పార్కు ప్రహారీ పనులను త్వరగా పూర్తి చేయాలి

హయత్‌నగర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్తః పార్కు ప్రహారీ పనులలో నాణ్యత పాటించి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తిచేయాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పండుగుల జయశ్రీరాజు కాంట్రాక్టర్‌కు సూచించారు. వార్డు పరిధిలోని పార్కులో కొనసాగుతున్న ప్రహారీ నిర్మాణ పనులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుపరిధిలో పార్కు ఏర్పాటుతో ప్రజలు వాకింగ్ చేయడానికి అనువుగా ఉంటుందన్నారు. ప్రహారీ పూర్తికాగానే మొక్కలను నాటడంతో పాటు వాకింగ్ ట్రాక్, లాన్ ఏర్పాటు చేసి ఆహ్లాదంగా ఉండేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుల రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు దాసరి అరవింద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ మహాసభలకు రాష్ట్రంలోని యూనివర్సిటీలనుండి 800మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, దినేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఓరుగంటి యాదయ్య ఏకగ్రీవ ఎన్నిక

తుర్కయాంజాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో రాష్ట్ర సమితి సభ్యులుగా ఓరుగంటి యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలపైన సమరశీల పోరాటాలు నిర్వహించడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కరంకోసం కృషి చేస్తానని అన్నారు. పోరాటాల ద్వారా ఎర్రజెండా ఔన్నత్యాన్ని పెంచటానికి కృషి చేస్తానన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించటంకోసం ప్రబుత్వంతో పోరాటాలు చేయడంతో పాటు, ప్రభుత్వ భూములలో పేదలతో గుడిశెలు వేయిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వరకాల ముత్యాలు, గుండె శివకుమార్, ఇరుగు జంగయ్య, ఆరుట్ల ముత్యాలు, మేడు వెంకటేష్, బిక్షపతి, శివ, జానీ, పోచమ్మ కమలమ్మ, కౌసల్య, రైతులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని రేవంత్‌రెడ్డికి వినతి

తార్నాక, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: నూతనంగా నిర్మితమౌతున్న పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు టీపీసీస చీఫ్ రేవెంత్‌రెడ్డి, మాజీ ఎంపిలు మల్లురవి, అంజన్‌కుమార్ యాదవ్‌లకు వినతిపత్రాన్ని సమర్పించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ప్రజా గాయకుడు గద్దర్, ఆల్ ఇండియా కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఎస్సీ,ఎస్టీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు వారిని కలిశారు. అందుకు స్పందించిన రేవంత్‌రెడ్డి తాను పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టేలా కృషి చేస్తానని వారికి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పి.వి. రమణ, జాతీయ కోషాది కారి యామిని కుమార్, కార్యదర్శి హరి రామ్, శ్రీమన్నారాయణ, గొల్ల రమేష్, జగన్, మహేశ్వర్‌రాజు తధితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణనాథుడికి పూజలు, అన్నదానాలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చింతల తదితరులు

మనోహర్‌రెడ్డికి లడ్డూ ప్రసాదం అందజేస్తున్న శంకర్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న సంరెడ్డి బాల్‌రెడ్డి, రాజురెడ్డి



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న మిద్దెల జితేందర్

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

నల్ల రఘుమారెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న సురేందర్‌రెడ్డి

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌గౌడ్

గణపతి పూజలో పాల్గొన్న కిషోర్‌పటేల్, అశోక్‌పటేల్

పూజలు నిర్వహిస్తున్న డిసిపి సాయి చైతన్య



పూజలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి

పూజలు నిర్వహిస్తున్న డిసిపి సునీల్‌దత్, చెకొలేకార్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

పూజలు నిర్వహిస్తున్న జాయింట్ సిపి రమేష్ తదితరులు

పూజలో పాల్గొన్న మధురఉపేందర్‌రెడ్డి దంపతులు

మలక్‌పేట, ప్రభాతవార్త : సలీంనగర్‌లో టిపిసిసి అధికార ప్రతినిధి చెకొలేకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంవద్ద తూర్పు మండల డిసిపి సునీల్‌దత్ విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపిని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. **గౌడ సంఘం ఆధ్వర్యంలో...** గడ్డిఅన్నారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంవద్ద మూసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, సామ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు. **చిక్కా ఆధ్వర్యంలో...** మలక్‌పేట మార్కెట్‌లో శ్రీ కృపా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. **ఓల్డ్ మలక్‌పేటలో...** ఓల్డ్ మలక్‌పేట శ్రీ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద జాయింట్ సిపి రమేష్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి దేవేందర్, సిఐ సతీష్, శంకర్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

వనస్థలిపురం, ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్‌లోని ఎఫ్‌సిఐ కాలనీ సంక్షేమ సంఘం భవన ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని ఎల్‌బినగర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంరెడ్డి బాల్‌రెడ్డి, సామ రాజురెడ్డి దర్శించి గణపతికి పూజలు నిర్వహించారు. **వనస్థలిపురం డివిజన్‌లో...** వనస్థలిపురం డివిజన్‌లోని ఎస్‌కెడినగర్, సచివాలయనగర్ కార్పెంటర్స్ అసోసియేషన్, సాహెబ్‌నగర్, చైతన్యనగర్ లలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపలాను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. **బజరంగ్ క్రాంతి సంఘ్ ఆధ్వర్యంలో...** వనస్థలిపురం ఫేజ్-2లో బజరంగ్ క్రాంతి సంఘ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ పూజలు నిర్వహించారు.

కుషాయిగూడ, ప్రభాతవార్త : ఈసీఐఎల్ చౌరస్తా సోలీస్ కంటి ఆసుపత్రి అధినేత నందనంపాటి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మలాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు, ఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ గజేంద్ర రెడ్డి, విజయలక్ష్మి, మురళి పంతులు, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్, ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం కమిటి ఆధ్వర్యంలో నెలకొల్పిన మహా గణనాథున్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక మధురఉపేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. **హుడా కాంప్లెక్స్‌లో....** సరూర్‌నగర్ డివిజన్ హుడాకాంప్లెక్స్‌లో బిజెపి సీనియర్ నాయకుడు ఆరుట్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథున్ని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ దర్శించి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ ... కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని పరిమళ రత్న విహార్లో బుధవారం రాత్రి వర్కల కృష్ణవేణి, వర్కల మీనాకుమారిప్రవీ